శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## జగనన్న ఆసరాలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే



**అల్లూరు, జనవరి 30 ప్రభాతవార్త** అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నందు వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో మంగళవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆసుపత్రి ప్రాంగణంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీద మస్తాన్‌రావు, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు అదనపు గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని డ్వాక్రా మహిళలనుద్దేశించి మాట్లాడారు. అల్లూరు మండలంలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 789 సంఘాల్లోని 7 వేల 892 మంది సభ్యులకు 22 కోట్ల 85 లక్షల 64 రూపాయలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జగనన్న చెప్పిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు నగర వైసిపి కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, కావలి ఎయంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, బీద రమేష్ యాదవ్, గుమ్మడి సురేంద్ర, ఎపియం ప్రసాద్, పొదుపు మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలివి వలలతో చేపల వేట సాగిస్తే చర్యలు తప్పవు



**అనంతసాగరం ,జనవరి30,ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయంలో అలివి వలలతో వేట సాగిస్తే కఠిన చర్యలు తప్పవని మత్స్యశాఖ ఉపసంచాలకులు ఎస్.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన సోమశిల జలాశయాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన సోమశిల పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ భోజ్యానాయక్‌కు అలివి వలలతో చేపల వేట చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమశిల జలాశయంలో లైసెన్సులు లేకుండా చేపల వేట సాగించరాదన్నారు. అల చేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చి వేట సాగిస్తున్న వారిపై నిఘా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మత్స్యశాఖ అధికారి గోపించదన పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల దరఖాస్తుకు చివరి గడువు నేడే



**నెల్లూరు టౌన్, జనవరి 30, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు 2023-24 విద్యా సంవత్సరానికి మంజూరుకై అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు ఈనెల 31వ తేదీ అని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకయ్య ప్రకటించారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రం నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్(పీఎం యశస్వి) నందు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల పాఠశాల, కళాశాలలో 9వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతునన అర్హులైన ఓబీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2 లక్షల 50 వేల రూపాయలు లోపు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసే సమయానికి తమ గత సంవత్సరపు మార్కుల జాబితా, విద్యార్థి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు సంవత్సరపు మార్కుల జాబితా, విద్యార్థి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయబడిన పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులని, అర్హులైన విద్యార్థులు సంబంధిత పాఠశాల, కళాశాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. అదే విధంగా సంబంధిత ఐఎన్‌హెచ్ఓఐ(హెడ్ ఆఫ్ ది ఇనిస్టిట్యూట్, నోడల్ ఆఫీసర్) బయోమెట్రిక్ అథెంటికేషన్ చేసి తమ అభ్యర్థుల వెర్ఫికేషన్ పూర్తి చేసి ఈనెల 31వ తేదీ లోపు ఎన్ఎస్పీ పోర్టల్ ద్వారా జిల్లా బీసీ సంక్షేమాధికారి వారి కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9290929699, 9182394143 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గుమ్మలదిబ్బ జెడ్పీ విద్యార్థిని ఎంపిక



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కబీర్‌దాన్ ప్రాంతంలో ఉన్న దుర్గిలో ఫిబ్రవరి 3వ తేది నుంచి 6వ తేది వరకు జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు కోవూరు మండలం గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పులిగొండల దీక్ష రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థినికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరాదేవి మాట్లాడుతూ తమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, పీఈటీ అజయ్‌కుమార్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని తమ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. మొట్టమొదటి సారిగా తమ పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఇటీవల గుంటూరు లోని శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్ -14 విభాగంలో దీక్ష అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి అండర్-14 విభాగంలో కేవలం తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా దీక్ష అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత పేరు తేవాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఆకాంక్షించారు.

## జడ్పీలో జాతిపితకు ఘన నివాళులు



**నెల్లూరు అర్బన్, జనవరి30, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జిల్లా ప్రజాపరిషత్ సిబ్బందితో కలిసి మహనీయుడి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకుని చేసిన సేవలను భారతజాతి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారు భారతీయ న్యాయవాది, రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త, రచయిత. భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయవాద ఉద్యమానికి నాయకునిగా మారారు. భారతదేశానికి జాతిపితగా పరిగణించబడ్డారు. ఆ మహానుభావుని 76వ వర్ధంతి సందర్భంలో మనమందరం ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీలకు పటిష్టమైన ఏర్పాట్లు



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి30, ప్రభాతవార్త** ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి క్రీడా పోటీలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారంగా రేపటి నుండి జిల్లాస్థాయి పోటీలను ప్రారంభించి, 3వ తేదీ నాటికి ఫైనల్స్ ముగించచనున్నామని, వివిధ విభాగాల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు. క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. 6వ తేదీన విశాఖపట్నంలో జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడలకు జిల్లాస్థాయి విజేతలైన వారందరికీ రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి అధికారుల నేతృత్వంలో విశాఖపట్నం వెళ్లిరావాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ శర్మద, జెడ్పీసిఈఓ చిరంజీవి, ఈఆర్‌డిడి సాంబశివరావు, డిఈఓ గంగాభవాని, జిల్లా క్రీడాధికారి యతిరాజ్, టిపిఆర్ఓ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి30, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ-117 నియోజకవర్గం సంబంధించిన ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్‌మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు దేవీకుమారి, నిర్మలానంద బాబా పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే



**మనుబోలు, జనవరి 30, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఇచ్చిన హామీ, మాట నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన మనుబోలు తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం వైఎస్సార్ క్రాంతి పథకం మహిళలకు నాల్గో విడత వైఎస్సార్ ఆసరా నిధులు చెక్కు పంపిణీ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మహిళలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇది చారిత్రాత్మకమైన నేపథ్యంతో కూడిన కార్యక్రమం అని, గతంలో ఎవ్వరూ ఇలాంటి హామీని నిలబెట్టుకోలేదని మంత్రి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశంలో దేశంలో, రాష్ట్రంలో ఆసరా కింద మహిళలకు డబ్బు జమ చేయడానికి అమెరికా, జపాన్ దేశాల నుంచి వచ్చిన నిధులు సరిపోవని తెలిపాడని గుర్తు చేస్తూ ఇది చిన్న చితక కార్యక్రమం కాదని మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో రూ.25కోట్ల 570 లక్షలు మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారని చెప్పారు. ప్రప్రథమంగా ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమం అని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రూ.7కోట్ల 98 లక్షల 395 గ్రూపులు ఉన్నాయని, 78,94,169 మహిళలకు రూ.25కోట్ల 570 లక్షల 80వేల రూపాయలు నాల్గో విడత ఆసరా నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. ఒక్క నెల్లూరు జిల్లాలో 34వేల 443 సంఘ బంధాలకు 3లక్షల 29వేల846 మంది మహిళలకు 1075 కోట్ల రూపాయిలు నాల్గో విడత నిధులు కేటాయించామని వివరించారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో 40వేల63 గ్రూపులకు 40వేల102 మంది మహిళలకు రూ.30కోట్ల 50లక్షల 122వేలు పంపిణీ చేసినట్లు కోవర్ధన్‌రెడ్డి తెలిపారు. అలాగే మనుబోలు మండలంలో 603 గ్రూపులకు 5వేల952మంది మహిళలకు 17కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమచేసినట్లు వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా గోవర్ధన్‌రెడ్డి తన ప్రత్యర్థి సోమిరెడ్డిపైన ధ్వజమెత్తారు. మొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరులో పెట్టిన బహిరంగ సభకు చంద్ర మోహన్‌రెడ్డి నెల్లూరు రూరల్, కోవ్వూరు, సర్వేపల్లి నుండి జనాలను తరలిస్తానని కోటి రూపాయలు నొక్కేశాడని విమర్శించారు. ఇలాంటి వాళ్ళు ప్రజాసేవకు పనికి వస్తారా అని నిలదీశారు. నీవు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు రైతు రథం పేరుతో ట్రాక్టర్ నొక్కేశాడని ఆరోపించారు. నీవు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఏ మాత్రం గిట్టుబాటు ధర కల్పించావని విమర్శించారు. ఆనాడు వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో గిట్టుబాటు ధర కల్పించకపోగా రైతు నడ్డి విరిచిన విషయాన్ని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం 20 నుండి 25 శాతం ధాన్యం అమ్మకాలు చేయించిందని తెలిపారు. సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి తనకు సైదాపురం క్వాడ్జ్‌లో వాటా ఉందని చెప్పాడని, ఛలో సైదాపురం పేరుతో అక్కడికి వెళ్లి 14 మంది పేర్లు చెప్పి వాటా దండుకున్నాడని వారోపించారు. తానుఛాలెంజ్ చేసి సోమిరెడ్డిని అడుగుతున్నానని, ఇప్పుడు ఎందుకు నీ నోరు మూగబోయిందని ప్రశ్నించాడు. గోవర్ధన్‌రెడ్డి అసహనంగా మాట్లాడుతున్నాడని, సోమిరెడ్డి విమర్శిస్తున్నాడని, పిచ్చోడా నీ మీద రెండు సార్లు గెలిచాను, నాకెందుకు అసహనం అని ఎద్దేవ చేశారు. ఐదు సార్లు ఓడిపోయిన నీకు అసహనం ఉంటుందని హేళన చేశాడు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎవరు లేరని, పత్రికలు లేవు, పవన్ కళ్యాణ్ లేడు, పురందేశ్వరి లేరని తెలిపారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి చివరికి జగన్‌మోహన్‌రెడ్డి చెల్లెలు కూడా చంద్రబాబుకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. అందరూ కలసి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలని ఒక్కటయ్యారని విమర్శించారు. నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నాకు స్టార్ క్యాంపెయిన్ అని మంత్రి గుర్తు చేశారు. తనకు ప్రజలు, మహిళలే అసలైన స్టార్ క్యాంపెయిన్‌లని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడని తెలిపారు. ఇన్ని లక్షల కోట్లు నేరుగా అందించిన మా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సంపూర్ణ ఆశీస్సులు అందజేయాలని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రజలు ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ వేదికపై ముందుగా పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రజల మనిషి అని, ఆయన ఇంటికి వెళ్తే ఎలాంటి పని అయిన చేసి పెడతారని గుర్తు చేశారు. డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్రలో మహిళళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడినడ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా నాలుగు విడతలు వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. అలాగే ఈ వేదికపై ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, నెట్‌క్యాప్ డైరక్టర్ డాక్టర్ భాస్కర్‌గౌడ్, ఎంపీపీ గుండాల వజ్రమ్మ ప్రసంగించారు. అనంతరం ఏసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెక్కును పంపిణీ చేశారు. ఈ వేదికపై ఏపీఎం వనజాక్షి సంఘ బంధ అధ్యక్షురాలు కాంద్ర నాగమణి, వైస్ ఎంపీపీలు తిక్కవరపు వెంకటరమణారెడ్డి, జి.చందన, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరి, సర్పంచ్ కంచి పద్మమ్మ, వైకాపా నాయకులు సొసైటీ ప్రెసిడెంట్ మారం రెడ్డి ప్రదీప్‌రెడ్డి, వై.మల్లికార్జునరెడ్డి, జి.ఆదినారాయణ, సర్పంచ్‌లు శేషిరెడ్డి, చిమడగుంట ఏడుకొండలు, వేణు, వ్యవసాయ డైరక్టర్ చందలూరు శ్రీనివాసులు, వైకాపా నాయకులు మధురెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, నూరపనేని కిషోర్ నాయుడు, కసిరెడ్డి ధనుంజయరెడ్డి, నువ్వూరు పద్మనాభరెడ్డి, సీసీలు జయమ్మ, సునీత, సుమతి, సుజాత, శ్రావణి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని కృష్ణపట్నం పోర్టు కస్టమ్స్ సేవలకు అవార్డు




**ముత్తుకూరు, జనవరి30, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ వాణి సేవలకు కస్టడియల్ కేటగిరీలో అవార్డు, సర్టిఫికెట్ పొందింది. కస్టమ్స్ కమిషనర్ సీహెచ్ వెంకయ్య చౌదరి(ఐఆర్ఎస్) కాకినాడలో నిర్వహించిన అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవంలో భాగంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు కస్టమ్స్ మేనేజర్ భానుప్రాకాష్‌ను అవార్డుతోపాటు సర్టిఫికెట్ను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా మంగళవారం ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు మాట్లాడుతూ ఆదానీ కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ వాణిజ్య సేవలకు గుర్తించి అవార్డును అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ముఖ్యంగా ఖాతాదారులకు, కస్టమ్స్ ఉద్యోగులను ఈ సందర్భంగా అభినందించారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో అధికృత ఆర్థిక ఆపరేటర్స్ సర్టిఫైడ్ పోర్టు, అదనపు కమిషనర్ నేతృత్వంలో కస్టమ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్ చేంజ్ డేటా కలిగి ఉండడం వలన వేగంగా కస్టమ్స్ క్లియరెన్స్‌తో పాటు త్వరితగతిన కంటైనర్ క్లియరెన్స్ పోర్టు కలిగి ఉందని, ఇటువంటి సేవలను అందించడంలో కృష్ణపట్నం పోర్టు ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ అవార్డు రావడంపట్ల ఆదాని కృష్ణపట్నం పోర్టుకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కస్టమ్స్ సేవలను మరింత వేగవంతంగా క్లియరెన్స చేసేందుకు ఆదాని కృష్ణపట్నం పోర్టు తమ వంతు కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మాతా, శిశు మరణాలను నివారించాలి



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** గర్భం దాల్చిన వెంటనే గర్భిణీల నమోదుచేసి సకాలంలో వైద్యపరీక్షలు చేసి మాతా, శిశుమరణాలను నివారించేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశించాడు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశమందిరంలో పెంచలయ్య అధ్యక్షతన మాతా శిశుమరణాల సబ్‌కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో సంభవించిన మాతృ-1, శిశు మరణాలు-6పై ఎండిఆర్, సిడిఆర్ కమిటీసభ్యులు సమావేశమై సమీక్షించారు. సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బందితో మరణాలకు గల కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ తల్లి గర్భం దాల్చినవెంటనే వైద్యపరీక్షలు చేయించి, క్లిష్టతరమైన గర్భవతులపై ప్రత్యేకశ్రద్ధ కనపరచి మాతృ, శిశుమరణాలను నివారించవచ్చన్నాడు. తల్లికి పౌష్టికాహార ప్రాధాన్యతను తెలియచేసి, ప్రసవించిన వెంటనే బిడ్డకు తల్లిపాలను పట్టించి, బిడ్డకు-తల్లికి ఎలాంటి ఇన్‌ఫెక్షన్ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నాడు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లులకు ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించాడు. ఈ సమీక్షలో డాక్టర్ గీతాలక్ష్మి, ఐవి రామచంద్రరావు, ఖదర్‌వలి, సెలీనాకుమారి, డాక్టర్ సింధుజ, ఉమాదేవి, బి శ్రీనివాసరావు, మంజులమ్మ, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం పాల్గొన్నారు.

## రహదారి భద్రత మాసోత్సవంలో అవగాహన సదస్సు



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి30, ప్రభాతవార్త** జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా మంగళవారం స్థానిక ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయంలో పాఠశాల బస్సుల డ్రైవర్లకు, సహాయకులకు రహదారి భద్రత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు వీరపూర్ణచంద్రరావు, రఘువర్ధన్‌రెడ్డి, స్వప్నిల్ కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్కూల్ బస్స నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వాహన తనిఖీ అధికారులు వివరిస్తూ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులని బస్సులో తీసుకుని వెళ్లే టప్పుడు తగు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని ఎటువంటి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెప్పారు.

# రూ.10వేల కోట్లు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన జగన్



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి పంచాయతీ నిధులను రూ.10వేలకోట్లు దుర్వినియోగం చేశాడని, దీంతో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి ధ్వజమెత్తాడు. మంగళవారం నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో దారి మళ్ళించిన పంచాయతీ నిధులను తిరిగి కేటాయించాలని రిలేనిరాహారా దీక్ష చేపట్టారు. ఈ తరుణంలో వారికి మద్దతుగా ఆదీక్షలో అబ్దుల్‌అజీజ్, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామపంచాయతీల అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులను ఆపేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన సుమారు రూ.10కోట్లను తినేశాడని ఆరోపించాడు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరం గా అమలైతేనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని, గ్రామం సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని తెలియని జగన్ ఈ రాష్ట్రానికి సీఎం అవడం మన ధౌర్భాగ్యమన్నాడు. భారతదేశంలో చెక్‌పవర్ ఉండేది కేవలం రాష్ట్రపతికి, సర్పంచ్‌లకేనని నామమాత్రానికి గ్రామ సచివాలయాలు ఏర్పాటుచేసి నిధులను దారి మళ్ళించాడన్నాడు. గ్రామస్థాయిలో గ్రామం అభివృద్ధి చెందాలంటే అదిఒక్క సర్పంచులవల్లే సాధ్యమన్నాడు. సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా చేసిన ఘనుడు జగన్ అని అజీజ్ విమర్శించాడు. కేంద్ర నిధులను ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను జగన్ తీసుకుని, విధులను గ్రామ సచివాలయాలు, వాలంటీర్లకి అప్పచెప్పిన ఘనుడన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం కలలుకన్న గాంధీజీ వర్ధంతి రోజు ఆందోళన చేస్తున్న సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలనిడిమాండ్ చేశారు.

## పారిశుద్యం అందరి బాధ్యత



**బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త :** జాతీయ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా నారాయణపురం (దక్షణమిట్ట) గ్రామంలో డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో ఉపాధ్యాయులు,గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రతపై నడుం బిగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు.పరిశరాలు పరిశుభ్రంగా ఉంటే అందరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పరిశరాల పరిశుభ్రత అందరి బాద్యత అని చెప్పారు. ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే ప్రధాని నరేంద్రమోడీ " స్వచభారత్ " సాకారం అవుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కల్పన, స్వీపర్‌నాగమణి,గ్రామస్తులు పాల్గోన్నారు.

## భారతదేశ స్వాతంత్ర్యంలో గాంధీజీ పాత్ర కీలకం



**కావలి, జనవరి 30 ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్ర్యంలో గాంధీజీ పాత్ర ఎంతో కీలకమని టిడిపి నేతలు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో మంగళవారం గాంధీజీ 76వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు జ్యోతిబాబురావు, షేక్ మస్తాన్, బొట్లగుంట శ్రీహరినాయుడు, పోతుగంటి శ్రీకాంత్, కోట రమేష్‌లు మాట్లాడారు. మహాత్మా గాంధీ పేరు చెబితే ప్రజల్లో ఒక దేశభక్తి కలుగుతుందన్నారు. కేవలం అహింసా మార్గంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడంలో గాంధీజీ చేసిన సేవలు అమోఘమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎటువంటి పదవులు ఆశించకుండా పదవుల్ని తృణపాయంలో వదిలేసిన మహానుభావుడు ఆయన అన్నారు. బ్రిటీష్ వారిని తరిమికొట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. కులమత, ప్రాంత, వర్గభేదాలు లేనటువంటి వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాల బాటలో టిడిపి పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దావులూరి దేవకుమార్, చిట్టాబత్తిన మాలాద్రి, ఉప్పాల మాలకొండయ్య, వాయుగండ్ల వెంకటేశ్వర్లు, మోడేగుంట శ్రీనివాసులు,సునీల్, కత్తి అజయ్, గొట్టిపాటి రాము, గొట్టిపాటి రత్నకుమార్, గోసు రవియాదవ్, రమేష్, వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి విగ్రహాన్ని అవమానించడం అత్యంత దారుణం

**కావలి, జనవరి 30 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అవమానించడం అత్యంత దారుణమని బిజెపి నేతలు తెలిపారు. మంగళవారం కావలి పట్టణంలోని కోర్టు సెంటర్‌లో గాంధీజీ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకల్ని బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యంలు మాట్లాడారు. అమరజీవి విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు పేడ చల్లడం సహించరాని నేరమన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. గాంధీజీ సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, పసుపులేటి సుధాకర్, తూమాటి తిరుపతిస్వామి, కామినేని ఉదయలక్ష్మి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు



**అనుమసముద్రంపేట, జనవరి30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి దర్గాలో గత 11నెలల నుండి పాలనా వ్యవహారాలు చూస్తున్న రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌పై దర్గా అంటే గిట్టని కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తు వీడియోలు పంపుతున్నారని వాటిని భక్తులు ఎవరూ నమ్మవద్దని దర్గా ఇఒ షేక్ మహ్మద్‌హుసేన్ పేర్కొన్నారు. గత 11నెలలుగా దర్గా పాలనా వ్యవహారాలు చూస్తున్న వక్ఫ్‌బోర్డ్ దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ దర్గా రాబడిని పెంచుతూ అభివృద్ధి వైపు వెళుతుండడంతో కొందరు జీర్ణించుకోలేక జరగనివి జరిగినట్టు లేనిపోని అభియోగాలు మోపుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది ఏమాత్రం పద్ధతి కాదన్నారు. అసత్య ప్రచారాలు చేసేవారు ఇప్పటికైనా మానుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌ఆదేశాలతో అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులు తమకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఇఒను సంప్రదించాలన్నారు. అలాగే భక్తులు గ్రామస్తులు దర్గా అభివృద్ధికి కి వక్ఫ్‌బోర్డ్ వారు సహకరించాలన్నారు. దర్గా అభివృద్ధికి గ్రామస్తులు, భక్తులు ఎలాంటి సలహాలు , సూచనలు అందించిన వాటిని స్వీకరిస్తామని ఇఒ తెలిపారు.

## బీసిలను నమ్మించి మోసగించిన సియం జగన్

**రాపూరు, జనవరి30ప్రభాతవార్త :** ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని బీసిలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారని వెంకటగిరి మాజీ యంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ ఆరోపించారు.మంగళవారం మండల కేంద్రమైన రాపూరులో నిర్వహించిన జయహో బీసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసిలను అమాయకులను చేసి జగన్ వారిని మోసం చేశారన్నారు. ఎవరైనా దీనిపై ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. బీసిలకు జగన్ ఏమి చేసాడో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ప్రతి గ్రామంలోజగన్ దుర్మార్గపు పాలనపై చర్చ జరుగుతుందన్నారు. బీసిలతో తెలుగుదేశం పార్టీకి అవినాభావ సంభందం వుందన్నారు. బీసిలు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి ఒక్క నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని చెప్పారు.బీసి కుటుంబాలలోని యువకులు ఉన్నత విధ్యను అభ్యసించి ఉద్యోగాలు రాక బయట ప్రాంతలలో చిన్న,చిన్న పనలు చేసుకుంటూ బతుకు వెల్లబుస్తున్నారన్నారు. ప్రభుత్వం బ్రాందీ షాపులను తీసుకోని రూ.5 వేలకు యువతను ఉద్యోగాలలో నింపుతున్నారని ఎద్దేవా చేశారు. బీసిల అభివృద్ధిని జగన్ నీరుగార్చారని, ఏపి అభివృద్ధి పథంలో నడవాలన్నా, దుర్మార్గపు పాలన నుండి రక్షింపబడాలన్నా చంద్రబాబు అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందన్నారు.మండల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో రాష్ట కార్యదర్శి గంగోడు నాగేశ్వర రావు,జిల్లా బిసి సెల్ ఆధ్యక్షుడు రుద్రకోటి సదాశివం,జనసేన వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు,తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి, అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ,రాష్ట ఎస్‌సి సెల్ నాయకుడుపచ్చిగళ్ల రత్నం, మండల బిసి సెల్ ఆధ్యక్షుడు కండే రమణయ్య, పట్టణ ఆధ్యక్షుడు ఏదోటి కేటేశ్వర రావు,మండల ఉపాధ్యక్షుడు ఖాజా మోహిద్దీన్, మహిళా ఆధ్యక్షురాలు రమణమ్మ, మండలంలోని బీసి సెల్ విభగపునాయకులు, బోమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి, మండలంలోని పలు గ్రామాల బీసి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## పధకాలను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం :** కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్ కోరాడు. మంగళవారం నగరంలోని 19వవార్డు శ్రీహరినగర్, రామిరెడ్డి కట్ట ప్రాంతాల్లో నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ స్థానికులకు పథకాల గురించి వివరిస్తూ ప్రవీణ్ ప్రచారం నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో చిలకపాటి శ్రీనివాసులు, సుబ్బారావు, గంట విజయశ్రీ, చిలకల ప్రవీణరెడ్డి, మదన్‌అవినాష్, చలువాది కిరణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికరతే లక్ష్యంగా వైయస్ఆర్ ఆసరా

**రాపూరు, జనవరి30ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళల సాధికారతే లక్ష్యంగా వారి జీవితాలలో వెలుగునింపడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి వారికి అందిస్తున్న కానుకే వైయస్ఆర్ ఆసరా అని తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాపూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యలయం ప్రాంగణంలో నిర్వహించినవైయస్ఆర్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో ఆయన పాల్గోని మాట్లాడారు. పోదుపు సంఘాలలోని మహిళలకుఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్టంలోని 78.94 లక్షల మంది అక్కా,చెల్లమ్మలు ఆసరా రూపంలోబ్యాంకులకు చెల్లించాల్సిన రూ.25.571 కోట్ల రూపాయిల రుణమొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లించి వారికి ఇచ్చినమాటను నిలబెట్టుకున్నారన్నారు. రాపూరు మండలానికి సంబందించి తోలి విడత ఆసరాలో 753 స్వయం సహాయకగ్రూపులకు రూ.4.93 కోట్లు, రెండవ విడత ఆసరాలో 757 స్వయం సహాయక గ్రూపులకు రూ.4.96 కోట్లు,మూడవ విడత ఆసరాలో 757 స్వయం సహాయక సంఘాలకు రూ.4.96 కోట్లు, ప్రస్తుతం 4వ విడత ఆసరాలో758 స్వయం సహాయక సంఘలకు రూ. 4.95 కోట్లు కలిపి మొత్తం 758 గ్రూపులలోని 8052 మహిళకురూ.19.80 కోట్లు ఆసరా కింద వారి రుణాలను నేరుగా వారి ఖాతలలో బ్యాంకులలో చెల్లించడం జరిగిందన్నారు.మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి, రాపూరు మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తాను అని నేదురుమల్లిమహిళలను కోరారు. తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి, స్వర్గియ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, తన తల్లి మాజీ మంత్రినేదురుమల్లి రాజ్యలక్ష్మిలు వారి పదవీ కాలంలో వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అప్పుడు రాపూరు మండలం వెంకటగిరి నియోజకవర్గం పరిధిలో లేక పోవడంతో ఈ ప్రాంత వాసులకు సేవచేసుకునే భాగ్యం తమకు లభించలేదన్నారు. ప్రస్తుతం రాపూరు కూడా వెంకటగిరి నియోజకవర్గంలో భాగం అయినందున ఈ పర్యాయం తాను ఎమ్మేల్యేగా వైయస్ఆర్‌సిపి ఆభ్యర్ధిగా ఎమ్మేల్యేగా పోటీ చేస్తువున్నాననితనను దీవించి తనకు ఓటు వేసి ఎమ్మేల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. తాను పదవీ బాద్యతలు స్వీకరించినవెంటనే ఈ మండలాన్ని అభివృద్దిలో పరుగులు పెట్టిస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు ఆయనముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపతానికి పోదుపు మహిళలతో కలసి పాలాభిషేకం నిర్వహించారు.తదుపరి అట్టహాసంగా జరిగిన ఈ ఆసరాలో పోదుపు సంఘాలకు రూ.6.35 కోట్ల స్త్రీనిధి చెక్కులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పాపకన్నుదయాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, పెంచలకోనదేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, గడ్డం వెంకటరమణా రెడ్డి, డాక్టర్ ఖాధర్ బాషా, వెలుగు ఏరియాకోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాపూరు వెలుగు ఇన్‌చార్జ్ ఏపియం మాధవి, పలువురు సిసిలు,విఓఎలు, పోదుపు సంఘాల మహిళలు,పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,పలు గ్రామాల సర్పంచ్‌లు,యంపీటీసిలు,ఐసిడిఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## యం.యం.టి.ఎస్ టాలెంట్ టెస్ట్‌లో జెమ్స్ పాఠశాల విధ్యార్ధిని

**రాపూరు, జనవరి30ప్రభాతవార్త :** ప్రవేట్ స్కూల్స్‌యూనియన్ వారు నిర్వహించే మనోహర్ రెడ్డి మెమొరియల్ టాలెంట్ టెస్ట్‌లో రాపూరుజెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విధ్యార్ధినీ నియోజకవర్గ స్థాయిలో తృతియ స్థానం సాధించింది. వెంకటగిరినియోజకవర్గం స్థాయిలో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యం. భవన తృతియ స్థానం సాధించి అవార్డునుప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. నియోజకవర్గం స్థాయిలో టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ సాధించిన విద్యార్ధినీనిపాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,సహచర విద్యార్ధులు అభినందించారు.

## నాల్గవ విడత ఆసరాలో వెంకటరమణా రెడ్డికి ఘన సన్మానం



**రాపూరు, జనవరి30ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యలయం ప్రాంగణంలో మంగళవారంనిర్వహించిన వైయస్ఆర్ ఆసరా నాల్గవ విడత కార్యక్రమంలో వెలుగోనుకు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడుగడ్డం వెంకటరమణా రెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్బంగా వెలుగు ఇన్‌చార్జ్ ఏపియం మాధవి,ఇతర సిబ్బంది ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఆసరా కార్యక్రమంలో పాల్గోనికార్యక్రమాన్ని విజయవంత చేసిన ఆయనకు మెమోంటో ఆందజేసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలోతిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గం వైసిపిసమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, గడ్డం వెంకటరమణా రెడ్డి, డాక్టర్ ఖాధర్ బాషా, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పలువురు సిసిలు,విఓఎలు, పోదుపు సంఘాల మహిళలు,పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,పలు గ్రామాల సర్పంచ్‌లు,యంపీటీసిలు,ఐసిడిఎస్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## అతితక్కువ ఖర్చుతో చెన్నైకి అంబులెన్స్



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం :** అధునాతన వైద్యం పొందాలనుకునే జిల్లాలోని పేదరోగులకు అతితక్కువ ఖర్చుతో అంబులెన్స్ వాహనాన్ని ఎర్పాటుచేశామని చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సీఎండి రమేష్‌బాబు తెలిపాడు. మంగళవారం నగరంలోని చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్లో, చెన్నై మియాట్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ కేపీ రాజుతో కలిసి రమేష్‌బాబు విలేఖరుల సమావేశం నిర్వహించాడు. గత 11ఏళ్ళుగా చెన్నైలోని ప్రఖ్యాత ఆసుపత్రికి చెందిన వైద్యులను నెల్లూరుకి తీసుకువచ్చి జిల్లా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. అందులో భాగంగా వెయ్యిపడకలు కలిగిన చెన్నై మియాట్ ఇంటర్నేషనల్ ఆసుపత్రికి చెందిన వైద్యులతో తక్కువఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు ఇక్కడ అందిస్తున్నామన్నారు. చెన్నై మియాట్ ఆసుపత్రికి వెళ్ళేరోగుల కోసం కేవలం రూ.400వందలతో టెంపో ఏసీ వాహనాన్ని ఏర్పాటుచేశామన్నారు. ప్రతి మంగళ, గురువారాలలో చెన్నైకి బయలుదేరి తిరిగి వైద్యసేవలనంతరం అక్కడ నుంచి నెల్లూరుకి వాహనం చేసుకుంటుందన్నారు. అవసరమైనవారు రెండురోజులు ముందుగా అడ్వాన్సు బుకింగ్ చేసుకుని, అపాయింట్‌మెంటు తీసుకోవాలన్నారు. ఇతర వివరాలకోసం 9399999990, 0861 2339990 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఉలవపాడులో డిగ్రీ కళాశాలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**ఉలవపాడు, జనవరి30,ప్రభాతవార్త :** ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం,ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జి.లక్ష్మి సుధారాణి అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకోవడానికి గల కారణాలను వివరిస్తూ తనశాంతి మంత్రంతో ఎందరో హృదయాలను జయించిన మహాత్ముడు తుపాకి తూటా ముందు ఓడిపోయాడని తెలిపారు. 1948జనవరి 30న ఢిల్లీలోని బిర్లా హౌజులో ప్రార్ధనా కార్యక్రమానికి హాజరగుటకు వెళ్తూ హత్యచేయబడ్డ సంఘటన గురించి వివరించారు.అలాగే ఎంతో మంది అమరవీరులు దేశం కోసం,ప్రజల కోసం తమ ప్రాణాలనూ త్యాగం చేశారు.వారిని స్మరించుకోవాల్సిన రోజు ఇది అది సూచించారు.రాజీనీతిశ్రాస్త అధ్యాపకులు మునిశంకరస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యోధమంలోగాంధీ పాత్ర గురించి వివరించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ వై.సుధాకర్ బాబు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఏ విధంగా ముందుకు సాగాలో తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**ఉలవపాడు, జనవరి30,ప్రభాతవార్త :** మండలంకేంద్రమైన ఉలవపాడులోని అంబేద్కర్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులుగా దాసరి ఆదిత్యరామన్ కుమార్,కార్యదర్శిగా టి.సునీల్,కోశాధికారిగా దాసరి రాహుల్,ఉపాధ్యక్షులుగా దాసరి ప్రవీణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా కళ్యాణ్,సంస్కృతిక విభాగ కార్యదర్శిగా దాసరి వసంత్‌కుమార్,కార్యవర్గ సభ్యులుగా నితిన్,బొడ్డు శంకర్,అల్లరి సందీప్,వరుణ్,విష్ణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స్థానిక అంబేద్కర్ ఆడిటో రియంలో ఎన్నికలపరిశీలకులుగా అసోసియేషన్ అడ్వైజర్లు వ్యవహరించారు.నూతనంగా ఎన్నుకున్న కమిటీ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అంబేద్కర్ వాదాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి కృషి చేస్తామని నూతన కమిటీ వారు తెలిపారు.

## నేడు ఉలవపాడుకు నారా భువనేశ్వరి రాక



**ఉలవపాడు, జనవరి30,ప్రభాతవార్త :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నేడు ఉలవపాడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి స్థానిక మండల కేంద్రమైన ఉలవపాడులోని పార్టీ కార్యాలయంలో పర్యటిస్తున్న సందర్భంగా మండల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు ఒక పత్రికా ప్రకటనలోతెలియజేశారు.కావున మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు,వివిధ కమిటీలలో సభ్యులు,బిఎల్‌లు,తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## అందరికీ ఆదర్శ మూర్తి మహాత్మా గాంధీ



**ముత్తుకూరు, జనవరి30,ప్రభాతవార్త :** అందరికీ ఆదర్శమూర్తి మహాత్మా గాంధీ అని తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లయన్స్‌క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ బాలకృష్ణ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ భారతదేవానికి స్వాతంత్రం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తిని ఆయన అన్నారు.భారతదేశాన్ని అంత ఏకతాటిగా తీసుకుని వచ్చి బ్రిటీష్ వారిని తరిమికొట్టి భారతదేశ అవినీత్యాన్ని చాటారన్నారు.వారి త్యాగాల ఫలితంగానే వాళ్ళని గుర్తుంచుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య,ఆర్యవైశ్యులు ఉమామహేశ్వరరావు,వెంకటస్వామి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలుడికి ట్యాబు పంపిణీ చేసిన ఎంఈఓ



**ఉలవపాడు, జనవరి30,ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం పెద్దపట్టపుపాలెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పుల్ల చందు అనే దివ్యాంగ బాలుడికి సహిత విద్యా విభాగం సమగ్ర శిక్ష నెలూ ్లరు డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా సులభతరంగా విద్యార్థులు అర్థం చేసుకునేలా వివిధ పాఠ్యాం శాలు నిక్షిప్తం చేసిన సామ్‌సంగ్ ట్యాబ్‌ను పాఠశాల ఇంచార్జ్‌ఆయిన సిహెచ్ శ్రీనివాసరావు చేతులమీదుగా ట్యాబ్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు ఎస్‌కె అహ్మద్ భాషా, రవీంద్రనాధ్ ,విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్‌రోడ్డు పనులను పరిశీలించిన డీఈ



**సీతారామపురం జనవరి 30 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయితీలో పది లక్షల రూపాయాల వ్యయంతో నిర్మించనున్నసిమెంట్‌రోడ్డు పనులను మంగళవారం పంచాయితీరాజ్ డిఇఇ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పదిలక్షల రూపాయాలతో సిసిరోడ్ల నిర్మాణం పనులు చేపట్టామన్నారు.సిసిరోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో సిసిరోడ్లు నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏఇ బాలినేని ప్రవీణ్‌కుమార్, ఇంజనీర్ అసిస్టెంట్ చిన్నయ్య, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు కొలమానం పోటీ పరీక్షలే



**బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం శ్రీవివేకానంద ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో కోవూరు నియోజకవర్గంలోని 18 ప్రవేటు పాఠశాలల నుండి నియోజకర్గస్థాయి పోటీ పరీక్షకు హాజరయ్యారు. ఈపరీక్షలలో నియోజకవర్గ స్థాయిలో ప్రధమస్థానం గ్లోబల్ స్కూల్,ద్వితీయస్థానం శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ తృతీయ స్థానం,గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వచ్చారు. వీరికి మండల విద్యాశాఖాధికారి దిలీప్‌కుమార్, అపస్మా జిల్లా అధ్యక్షులు నేతనూతల శ్రీదర్,కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, మెమోంటో మెడలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతు విద్యార్థులు పోటీ తత్వం కలిగి ఉండాలని అదే ప్రతిభకు నిదర్శనమని అన్నారు.అపస్మా ప్రవేటు స్కూల్ వారు స్కూల్ స్థాయి పరీక్షలకు 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం చాలా మంచిదని అభినందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు నియోజకవర్గ స్థాయి నుండి ప్రతి స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులకు జిల్లా పోటీకి ఎన్నికైయ్యారు. వారికి ఫిబ్రవరి మూడో తేది జిల్లా స్థాయిలో పరీక్షలు నిర్వహించి బహుమతులు అందచేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, రవి,శ్రీనివాస్‌రెడ్డి, తదితర కరస్పాండెంట్ మిత్రులు పాల్గోన్నారు.

## టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ప్రయోజనకరం




**ఆత్మకూరు, జనవరి30,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌ను ఎస్ఎస్‌వి జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ పరిక్షకు ఆత్మకూరు డివిజన్‌లోని 13 ప్రవేటు హైస్కూల్ ్స నుంచి 69మంది విద్యార్థులు పరిక్షకు హాజరుకాగా ఈ పరిక్షల్లో ఏఎస్‌పేట ఠాగూర్ పాఠశాలకు చెందిన కె.మోహన్‌నరేంద్ర అనే విద్యార్థి 120కి 114 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు, సంగం వికాస్ పాఠశాలకు చెందిప సి.హెచ్.వంశీ 120కి 109మార్కులు సాధించి ద్వితీయస్థానం సాధించాడు, చేజర్ల లుంబినీ విద్యాలయం చెందిన విద్యార్థి కె.కృష్ణకౌషిక్ అనే విద్యార్థి 120కి 114మార్కులు సాధించారు. వీరికి అతిథుల చేతుల మీదుగా ప్రథమస్థానం పొందిన వారికి 3వేలు, ద్వితీయస్థానం పొందిన వారికి 2వేల రూపాయలు నగదు బహుమతి, షీల్డ్, మెడల్, సర్టిఫికేటల్‌లు బహూకరించారు. తృతీయస్థానం పొందని వారికి వెయ్యిరూపాయలనగదు , షీల్డ్ , మెడల్, సర్టిఫికేట్ అందజేశారు. ఈకార్యక్రమాన్ని అపస్మా నియోజకవర్గ అధ్యక్షులు జి.ప్రభాకర్‌రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆత్మకూరు మండల ఎంఇఒ1 షేక్ నజీర్‌బాషా, ఎంఇఒ -2 చలపతి, ఆత్మకూరు సిఐ వేణు, ఆత్మకూరు మండలాధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు బ్రేక్ ఇన్స్‌పెక్టర్ రాములు, ఎసశ్రీస్‌వి కాలేజీ ప్రిన్స్‌పాల్ అశోక్, అపస్మా రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ సి.హెచ్‌వి రమణారెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఇ.భాస్కర్‌రెడ్డి, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ సెక్రటరీ రమేష్, నియోజకవర్గ ట్రెజరర్ కోటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఇసి మెంబర్ వెంకటసుబ్బయ్య, లు హాజరై బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోగోలు దళితవాడలో రామమందిరం ప్రహరీ గోడ ప్రారంభం



**బిట్రగుంట, జనవరి 30 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు దళితవాడలోని రామమందిరంలో స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రహరీ గోడను ట్రస్ట్ ప్రతినిధి ప్రవాసాంధ్రులు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలో వారు పత్యేక పూజలు నిర్వహించారు. రామమందిర ప్రహరీ గోడ నిర్మాణానికి ట్రస్ట్ తరపున సహకరించినందుకు మందిర కమిటీ ఆధ్వర్యంలో బచ్చు కృష్ణకుమార్ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోగోలు శ్రీ షిర్డీ సాయి మందిర సాయిసేవకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**కావలి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త** కుష్ఠు వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండి దానిపై అవగాహన కలిగి వుండాలని కావలి రూరల్ మండలం సర్వాయపాళెం ప్రాథమిక వైద్యాధికారిణులు డాక్టర్ లక్ష్మిమాధురి, డాక్టర్ ప్రతిమలు తెలిపారు. కావలి రూరల్ మండలం సర్వాయపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు వ్యాధి నివారణ పక్షోత్సవాలు ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 14వ తేది వరకు జరగనున్నాయి. మంగళవారం ఈ పక్షోత్సవాలను పురస్కరించుకొని తొలిరోజు గాంధీ వర్ధంతి సందర్భంగా పిహెచ్‌సి పరిధిలోని సర్వాయపాళెం సచివాలయంలో డాక్టర్ లక్ష్మిమాధురి, ఆనెమడుగు సచివాలయంలో డాక్టర్ ప్రతిమలు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అరంతరం కుష్ఠు వ్యాధి నివారణపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణులు మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి గురించి, నివారణ చర్యలను తెలియజేశారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మైకో బాక్టీరియా లెప్రీ అను సూక్ష్మక్రిమి వల్ల కుష్ఠు వ్యాధి వస్తుందని తెలిపారు. కుష్ఠు వ్యాధిని బహుళ ఔషద చికిత్స (ఎండిటి)తో పూర్తిగా నయం చేయవచ్చునని తెలిపారు. ఎండిటి చికిత్స అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందుతుందని తెలిపారు. మచ్చలను ముందుగా గుర్తించి ఎండిటి చికిత్స తీసుకున్నట్లయితే అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వాయపాళెం పిహెచ్‌సి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**కావలి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ తెలిపారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కావలి శివాజీ సెంటర్ వద్ద వున్న ఆయన విగ్రహానికి పసుపులేటి సుధాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని తెలిపారు. ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ పాటించిన అహింస సిద్ధాంతాన్ని పాటించాలన్నారు. ఆయనను స్మరించుకుంటూ కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, టీం పసుపులేటి సభ్యులు, పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన జనసేన నేతలు



**కావలి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ సూచనలతో ఆ పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కావలి పట్టణంలోని గాంధీ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. 1948 సంవత్సరం జనవరి 30వ తేది బిర్లా హౌస్ వద్ద నాధూరామ్‌గాడ్సే అందరు చూస్తుండగా గాంధీపై కాల్పులు జరపడంతో ఆయన తుది శ్వాస విడిచారని తెలిపారు. ఈ సంఘటన మన భారతజాతికే దుర్దినమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాపూజీ చూపిన అహింసా, శాంతిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తోట శేషయ్య, నాయకులు సుధీర్, మస్తాన్, నవీన్, కృష్ణయ్య, ఆలా శ్రీనాథ్, మురళి, శ్రీను, వెంకయ్య పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూలులో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**అల్లూరు, జనవరి 30 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్తు మోపూరు శ్రీ చైతన్య స్కూలులో మంగళవారం కావలి నియోజకవర్గ స్థాయిలో యంయంపిఎస్‌సి పరీక్షను అపస్మా ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. సుమారు 33 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ నందు నియోజకవర్గ స్థాయిలో ప్రధమ స్థానం నలంద హైస్కూలు విద్యార్థిని ధనుష్క, శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూలు ద్వితీయ స్థానం పి.నేహా, జయ ఉష హైస్కూలు తృతీయ స్థానం ఆర్.లక్ష్మి సుహితలు సాధించారు. ఈ కార్యక్రమం అపస్మా కావలి నియోజకవర్గ అధ్యక్షులు శివకుమార్, సెక్రటరీ గోపాల్‌రెడ్డి, ట్రెజరర్ రాధాకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిధర్, చిట్టిబాబులు పరిశీలకులుగా వ్యవహరించారు.

## గాంధీని స్మరించుకుందాం



**ఇందుకూరుపేట, జనవరి 30, ప్రభాతవార్త** అహింసతో ఏదైనా సాధించగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీ అని భూమి ఉన్నంత కాలం ఆయనను స్మరించుకుంటూనే ఉంటామని డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి పేర్కొన్నారు. 76వ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పల్లిపాడు గాంధీ ఆశ్రమం నందు జరిగిన కార్యక్రమంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ విలువలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించా రని, ఆడ బిడ్డ అర్ధరాత్రి రోడ్డు మీద తిరిగిన రోజే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లని తెలిపారు. అనంతరం నూతనంగా గోశాల, లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ్రమం కన్వీనర్ గణేశం మంజుల కోకన్వీనర్ నెల్లూరు రవీంద్ర రెడ్డిలను ఘనంగా సత్కరించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే.మురళీమోహన్ రాజు, మంజులమ్మ, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, దువ్వూరు పాపిరెడ్డి, గంటా రవికుమార్, గునపాటి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు జగన్‌కి చెంపపెట్టు




**నెల్లూరుజనవరి 30,ప్రభాతవార్త- వైద్యం** ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకి బెయిల్‌రద్దు చేయాలని సుప్రీంకోర్టులో జగన్ ప్రభుత్వం వేసిని పిటిషన్‌ని కొటివేస్తూ ఇచ్చిన తీర్పు జగన్‌కి చెంపపెట్టని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్ హర్షం వ్యక్తంచేశాడు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గంగాధర్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై ఎన్నితప్పుడు కేసులుపెట్టినా, ఎన్నికుట్రలు పన్నినా రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నాడు. అందుకు నిదర్శనమే ప్రభుత్వలోపాలను ఎత్తిచూపుతూ బాబు తలపెట్టిన రా కదలి రా బహి రంగ సభలకు జనం పోటెత్తుతున్నాడన్నాడు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత విదేశీ విద్యలాంటి 108 ఎస్సీ, ఎస్టీలకు చెందిన సంక్షేమ పధకాలను ఎత్తేశాడని గంగాధర్ ఆరోపించాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమావ్యక్తంచేశాడు. ఎస్సీ, ఎస్టీలను మరలా మోసం చేసేందుకే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్న పణంగా ఆవిష్కరించాడని ఆరోపించాడు. ఈ సమావేశంలో పలువులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## లేగుంటపాడు గ్రామ పంచాయితీ కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.01/2024 | టెండరు ప్రకటన | తేది: 22-01-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, లేగుంటపాడు గ్రామ పంచాయితీ 2024-2025 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన కార్మికులను సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది 05.02.2024, సోమవారం ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 3-00 గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన దరావత్తు చెల్లించి, టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనిచేయువేళలలో సంప్రదించగలరు.

| క్ర.సం | టెండరు వివరములు | ధరావత్తు |
| --- | --- | --- |
| 1 | తేది. 01.04.2024 నుండి 31.03.2025 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రతి నిత్యం (2) ఇద్దరును, మంచినీటి సరఫరా నిర్వహణ స్కీము పనులు చేయుటకు (2)ఇద్దరును మొత్తం నలుగురు (4)ను నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు.(షరతులు వర్తించును). GO MS NO.551, Dt.27.03.1999 మరియు నిబంధనలకు GO MS NO.57,Dt.13.02.2019 లోబడియుండవలెను. | 2000.00 |

సం/- యం.అశోక్ కుమార్, పంచాయితీ కార్యదర్శి,
లేగుంటపాడు గ్రామ పంచాయితీ.

## మాజీ పడుగుపాడు సొసైటీ చైర్మన్ శైలేంద్ర అకాల మృతి



**కోవూరు,జనవరి 30ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన పడుగుపాడు సహకార సొసైటీ మాజీ చైర్మన్ వేమారెడ్డి శైలేంద్రరెడ్డి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం ఆయన నివాసంలో భౌతికకాయాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శైలేంద్రరెడ్డి సోదరుడు వినీత్‌రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు



**కోవూరు,జనవరి 30ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ అసింహ మార్గంలో శాంతియుతంగా దేనినైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటి చెప్పారని, ప్రస్తుతం ప్రపంచమంతా ఆ మహనీయుడు చూపిన బాటలో ముందుకు వెళ్లడం భారతీయులుగా మరందరికి గర్వకారణం అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అహింసా మార్గంలో పోరాటం ఏచసి విజయం సాధించినది ఒక్క భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమమేనని, దానికి కారణం ఆ మహనీయుడే అన్నారు. ఆ మహనీయుని బాటలో నేటి యవత పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు రవికుమార్, సత్యనారాయణరెడ్డి, శివకుమార్, విజయ్, గోపాల్, మహమ్మద్, మురళీ, భగవాన్, తదితరులు ఉన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు



**కోవూరు,జనవరి 30ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో ఉన్న మహాత్ముని విగ్రహానికి కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహనీయుడు చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి చెందుతుందని భావించిన మహనీయుడు ఆయనే అన్నారు. ఈ సందర్భంగా మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మల్లారెడ్డి, కృష్ణచైతన్య, నాటకరాణి వెంకట్, మహేష్, మల్లికార్జున్, నాగరాజు, పెంచలయ్య, సాధిక్, మస్తాన్, విజయ్‌బాబు, ఉయ్యూరు వేణు, వెంకటేశ్వర్లు, హరిబాబు, గౌతమ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే నారాయణ లక్ష్యం



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** నగరాన్ని అన్నిహంగులతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడమే మానాన్న నారాయణ లక్ష్యమని, గతంలో కూడా ఆదిశగానే ఆయన పనిచేశాడని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి కుమార్తె పొంగూరు షరణి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 10వ డివిజనులో బాబుష్యూరిటీ- భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరణి మాట్లాడుతూ ప్రతిఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనే ఆలోచనతో నారాయణ ఎంతో పట్టుదలతో 47వేల ఇళ్ళు నిర్మించాడన్నారు. అయితే ఎన్నికల కోడ్ రావడంతో వాటిని, పేదలకు అందించకలేకపోయాడని, వైసీపీ అధికారంలోకి నిర్మాణాలు పూర్తిఅయిపోయిన వాటిని కూడా పేదలకు అందించకపోవడం బాధకరమన్నారు. నగరంలో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పార్కులు, మంచినీటి పైపులైన్లువేశాడన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే నారాయణ పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తిచేసి నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దుతాడన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల విజేతరెడ్డి, కాకర్ల తిరుమలనాయుడులు మాట్లాడుతూ 2014-19వరకు నారాయణ హయాంలో నగరాన్ని ఎనలేని అభివృద్ధి చేశాడన్నాడు. రానున్న ఎన్నికల్లో తిరిగి నారాయణని, టీడీపీ గెలిపిస్తే ప్రపంచంలోనే నంబర్‌వన్ నగరంగా తీర్చిదిద్దుతాడనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నాడు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మేరం శ్రీనివాసులు, ఎర్రా వెంకటరావ్, కోట నరేష్, వద్దే రామారావు, కోట నరసయ్య, కోట శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శైలేంద్రరెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించిన పోలంరెడ్డి, చేజర్ల



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** పడుగుపాడు వ్యవసాయ సహకారపరపతి సంఘం మాజీ అధ్యక్షుడు వేమారెడ్డి శైలేంద్రరెడ్డి మంగళవారం పరమపదించాడు. తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ మాజీఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు నగరంలో ఉన్న వేమారెడ్డి నివాసానికి వెళ్ళి ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించాడు. చేజర్లతోపాటు టీడీపీ నాయకులు ఇందుపూరు మరళీకృష్ణారెడ్డి, ఇంటూరు విజయ్ తదితరులు ఉన్నారు.

## బుచ్చిలో ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి




**బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ ఆద్వర్యంలో ఘనంగా జాతిపితి మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. వాసవీక్లబ్ ప్రెసిడెంట్ గాధంశెట్టి శ్రీనివాసులు, సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు, సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య గాందీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు శాంతి, అహింస అనే ఆయుధాలతో రవిఅస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు జాతిపితి మహాత్మాగాంధీ అని ఆయన స్పష్టం చేశారు. జాతిపిత మహాత్మగాంధీ అంతరాని తనాన్ని పూర్తి స్థాయిలో వ్యతిరేఖించారని అన్నారు. ఆయన నెల్లూరు జిల్లాతో అనేక మంది ప్రముఖులతో ఆయనకు అనుబంధం ఉందని అన్నారు. నేటికి పల్లెపాడులో ఆయన ఆశ్రమం ఉందని అన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అందరు ఆయన వర్ధంతిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేటి తరం జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలకు అణుగుణంగా గాందేయ వాదంలో నడవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఇమ్మడిశెట్టి గోవిందయ్య, మహాలక్ష్మమ్మ దేవస్ధానం చైర్మన్ బండారు వేణుగోపాల్, సి.వి.ఆర్, సుమన్, నారాయణ, గోవర్దన్, కె.విశ్వనాద్, తరుణ్, గాదంశెట్టి సుబ్బారావు తదతరులు పాల్గోన్నారు

## ఈవీఎంలపై మరింత అవగాహన పెంచుకోవాలి




**కోవూరు,జనవరి 30ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక తహీసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఎంఈవో రహీమ్, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు ఈవీఎంలపై గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, తదితరులు ఉన్నారు.

## కుష్టు వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**పాటూరు(కోవూరు), జనవరి 30ప్రభాతవార్త :** కుష్టు వ్యాధిపై గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన పెంచేలా సచివాలయ ఉద్యోగులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని లెప్రసీ డీపీఎంవో ప్రసాద్ ఆచారి తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో మంగళవారం స్పర్శ కార్యక్రమంలో భాగంగా ఈ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్థంతి సందర్భంగా జనవరి 30వ తేది నుంచి ఫిబ్రవరి 13వ తేది వరకు ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్పర్శ లేని మచ్చలు ఎవరికైనా ఉంటే వెంటనే సమీపంలో ఉన్న పీపుల్స్ క్లినిక్‌లో గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గానీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈ వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారి రమణమ్మ, మహిళా పోలీస్ మాధవి, సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌పై విద్యార్థుల్లో అవగాహన పెరగాలి

**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** ఒకేషనల్ విద్యార్థుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌పై మరింత అవగాహన కల్పించేందుకే ఇటువంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందినవ విద్యార్థులకు మంగళవారం ఒకేషనల్ కోర్సులో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ తదతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఒకేషనల్ ట్రైనర్ నరేష్ సమీపంలో ఉన్న బేకరి యూనిట్‌లో కేక్ తయారీ, జామ్ తయారీ తదితర అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతకుముందు పాఠశాల ప్రాంతం నుంచి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు.

## జలజీవన్ మిషన్ పనులు పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టే పనులను జీవో నెంబర్ 98 ప్రకారం పొదుపు గ్రూపుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంట్రాక్టర్ల కింద చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు గానూ పొదుపు గ్రూపుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జలజీవన్ మిషన్ పథకం కింద 2.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 8 పనులకు సంబంధించి సంబంధిత గ్రామాల్లోని పొదుపు గ్రూపులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షితమైన మంచి నీరు అందించాలన్నదే అ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ మాట్లాడుతూ కమ్యూనిటీ కాంట్రాక్టర్ల కింద 11 మంది సభ్యులకుగానూ పొదుపు గ్రూపులు 9 మందిని ఏర్పాటు చేసుకోవాలని , ఒకరు ఇంజనీరింగ్ అసిస్టెంట్, మరొకరు సంబంధిత గ్రామ కార్యదర్శి ఉంటారన్నారు. చేపట్టే ఈ పనులు పారదర్శకంగా ఉండాలన్నారు. దీనికి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జలసంఘం ఖాతాలను పొదుపు గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ .జగదీష్, ఏపీఎం వెంకటస్వామిలు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు రూరల్, జనవరి 30, ప్రభాతవార్త** రా కదలిరా బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన జువ్వల శివయ్య కుటుంబానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అండగా నిలిచారు. దొడ్ల డెయిరి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాత వెల్లంటికి చెందిన శీనయ్య అనే కార్యకర్త మృతి చెందగా మరో 8 మందికి గాయాలయ్యాయి. దీంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వారి కుటుంబానికి రూ.10లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శీనయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుని కుమారుడు జువ్వల చందు ఉన్నత చదువు బాధ్యత తానే చూసుకుంటానన్నారు. అదే విధంగా ప్రమాదంలో గాయాలపాలైన ఇద్దరికి రూ.50వేలు చొప్పున, మరో ఆరు మందికి పది వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. నేను.. నా కార్యకర్త కార్యక్రమంలో భాగంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి.. ఇచ్చిన మాటకు కట్టుబడి అడుగడుగునా వారి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న తీరు నెల్లూరు ప్రజల్లో ప్రశంసలు అందుకునేలా చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, యువనేత దాట్ల జక్రవర్ధన్‌రెడ్డి, పలువురు స్థానిక టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీకి 5 ఎస్ఎక్సలెన్స్ అవార్డు




**తోటపల్లిగూడూరు, జనవరి 30, ప్రభాతవార్త** దేశంలో అతి పెద్ద స్వతంత్ర ఉత్పత్తి సంస్థల్లో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్(ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్)కు ప్రతిష్ఠాత్మక 5ఎస్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఇటీవల నాగపూర్‌లో జరిగిన 37వ జాతీయ సదస్సులో క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా(క్యూసీఎఫ్ఐ)ఈ అవార్డును అందజేసింది. కార్యస్థలంలో సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసే ఒక కైజెన్ ప్రదర్శనకు గాను ఈ అవార్డు వచ్చింది. కంపెనీ తరఫున ఈ అవార్డును హెచ్ఎస్ఈ టీమ్ అందుకుంది. ఈ సందర్భంగా టీమ్ ను అభినందించిన కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది. ఉద్యోగులు, సిబ్బందితో పాటు తమ కార్యకలాపాలలో భాగమైన వారందరికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## పేరుకే 24గంటల ఆసుపత్రి రాత్రి వేళల్లో దిక్కుండదు




**జలదంకి, జనవరి30, ప్రభాతవార్త**జలదంకి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పేరుకే 24గంటల పనివేళలు రాత్రి వేళ చేయిపట్టేవారు వుండరని ఎవరైనా రోగానపడి అత్యవసరంగ వెళితే దిక్కుండదని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. జలదంకి మండల సర్వసభ్యసమావేశం మంగళవారంస్థానిక ఎం.పి.డి.ఒ సమావేశపు హాలులో జరిగింది. ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలుశాఖల అదికారులను ఆయాశాఖలకు సంబందించి వివరాలు తెలియజేశారు. ఆరోగ్యశాఖ వంతు వచ్చేసరికి జలదంకి పి.హెచ్.సి సిబ్బంది ఏదోచెప్పేందుకు ఉపక్రమించారు. దీంతో జలదంకి పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి అడ్డుతగిలి అసలు ఆసుపత్రిలో వైద్యసేవలు నిల్ పగలు ఎలావున్నా రాత్రివేళ దక్కుండదని ఆరోపించారు. పి.హెచ్.సిలో పేరుకు ఇద్దరు డాక్టర్లు, దంపతులైన వారిస్టారీతని రోగులపట్ల నిర్లక్ష్యంగ వుంటారని అది ఎన్నోసందర్భాలలో వెల్లడైందని సభదృష్టికి తీసుకొచ్చాడు. ఇంత అద్వాన్నం ఎక్కడా చూడమని పెదవి విరిచాడు. అందుకు సిబ్బంది ఏదోచెప్పబోగ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్ కలుగజేసుకొన్నాడు. మండల సమావేశాలకు డాక్టర్ వచ్చిన సం దర్భం లేదని ఎపుడు దూమ్మాకొట్టడమే వారి అలవాటని అతి ముఖ్యమైన వైద్యశాఖవారు ఇంత నిర్లక్ష్యంగ వుంటే ఎలా అని ప్రశ్నించాడు. కొత్తపాళెం సర్పంచ్ మస్తాన్‌రెడ్డి మాగ్రామాలలో ఆరోగ్యసిబ్బంది జాడేవుండదని సభదృష్టికి తీసుకొచ్చాడు. కలుగజేసుకున్న ఎం.పి.పి జలదంకిఆరోగ్యకు సంబందించి ఆరోపణలు రావడం దురదృష్టం వెంటనే డాక్టర్ అందుబాటులోకి రావాలలని ఆదేశించాడు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ పరమైన సమస్యలు కోకొల్లలు, జగనన్న లేఔట్లలో స్తంబాల కొరత ఎప్పటినుంచో వుందని, అంతేకాకుండ ఆయా గ్రా మాల కాలనీలలో వైర్లు వేలాడడం వంటి సమస్యలు తిష్టవేసివున్నాయని పలువురు సభ్యులన్నారు. అలాగే అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగ దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయని వెంటనే పనులు పూర్తిచేయించి అందుబాటులోకి తెచ్చి చిన్నారుల చదువులు సక్రమంగ సాగేలా చూడాలని కోరారు. చామాదల ఎం.పి.టి.సి తమకు జగనన్న లేఔట్ల చదునుకు సంబందిచించిన బిల్లులు రావలసి వుందని వెంటనే మంజూరయ్యేల చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జలదంకి సొసైటి అధ్యక్షుడు కేతిరెడ్డి రవిరెడ్డి రాబోయే వేసవిలో నీటిఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతు సభలో లేవనెత్తిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అదికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమమైన గడప, గడపకు కార్యక్రమం జరిగిన పంచాయతీలలో పనులకు ఎస్టిమేషన్స్ వేసి అవి పూర్తయ్యేలా ఆయాశాఖల భాద్యులు స్పీడప్ అవ్వాలని సూచించారు. ఎంపిడిఒ సింగయ్య విదినిర్వహణలోఖచ్చితత్వం పాటించి మంచిపేరు తెచ్చుకున్నాడని ప్రభుత్వ కార్యక్రమాలలో మండలం ముందుండేలా చర్యలు తీసుకొని ఉన్నతాదికారుల మన్ననలను పొందాడని కొనియాడారు. అయితే ఎన్నికల నిబందనలలో భాగంగ ఆయన బదిలీ అయ్యారని ఎన్నికల అనంతరం ఆయనను తిరిగి మన మండలానికి తెచ్చుకొనేందుకు అందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో వైస్ ఎం.పి.పి మేకల ధనమ్మ, ఎం.పి.టిసి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి సభ్యులు, అదికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలోని లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య



**ఉదయగిరి, జనవరి30, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని అవినాష్ లాడ్జిలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కమ్మాలగుంట వెంకటేశ్వర్లు(23) అనే వ్యక్తి ఉదయగిరిలోని తన బంధువుల ఇంటికి వచ్చాడని, రామానాయుడుపల్లికి చెందిన రమణయ్య అనే బేల్‌దారి మేస్త్రీ వెంకటేశ్వర్లును బేల్దార్ పనులు నిమిత్తం తెలంగాణాకు తీసుకుని వెళ్లడానికి ఉదయగిరిలోని అవినాష్ లాడ్జ్‌లో ఈ నెల 14వ తేదీ రూమ్ తీసుకుని ఇద్దరూ అక్కడే ఉంటున్నారని తెలిపారు. 30వ తేదీ సాయంత్రం మేస్త్రీ టీ తాగాలని బస్టాండ్ సెంటర్‌కు వెళ్లి రాగా తలుపులు ఎంతసేపటికి తెరవకపోవడంతో అనుమానం వచ్చి గదికి వెనుక భాగాన ఉన్న కిటికీలో నుండి చూడగా రూమ్‌లోని బెడ్‌షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని బెడ్‌పై వేళాడుతూ కనిపించాడని, వాళ్లు వెం టనే స్టేషన్‌కివెళ్లి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సిఐ వి.గిరిబాబు తన బృందంతో కలిసి వెళ్లి తలుపులను పగలకొట్టి చూడగా వెంకటేశ్వర్లు చనిపోయినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఉదయ గిరిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి ఆత్మహత్యకు గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, కానిస్టేబుల్స్ ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను బస్సు ఢీకొని ఒకరు మృతి



**ఉలవపాడు, జనవరి30, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం చాగల్లు సమీపంలోని జాతీయ రహదారిపై ఒక మోటార్ సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన జరిగింది. ఉలవపాడు ఎస్సై బాజీ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉలవపాడుకు చెందిన సన్నిబోయిన వీర రాఘవులు, సాలి సుబ్రహ్మణ్యం మోటార్ సైకిల్‌పై మామిడితోటకు ముందులు పిచికారి చేయుటకు వెళ్తుండగా మార్గమధ్యంలో మోటార్‌సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. వీరరాఘవులు(60) అక్కడికక్కడే మృతి చెందగా గాయాలైన సుబ్రహ్మణ్యంని 108వాహనంలో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారని ఎస్సై తెలిపారు. మృతి చెందిన వీరరాఘవులుని పోస్టుమార్టం నిమిత్తం ఉలవపాడు సామాజిక వైద్యశాలకు తరలించారు. ఉలవపాడు ఎస్సై బాజిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గీతాంజలిలో మెకానికల్ ప్లేస్‌మెంట్స్



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** కోవూరు మంలడం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రాక్టర్స్ ఫార్మర్ ఎక్యుప్‌మెంట్ క్యాంపస్ రెక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా ఎంపికకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాఠశాలకు చెందిన 7 మంది బీటెక్ విద్యార్థులు, 10 మంది డిప్లమా విద్యార్థులు ప్లేస్‌మెంట్‌లో ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేఫ్ లాంటి జాతీయ సంస్థ తమ కళాశాల విద్యార్థులను ప్లేస్‌మెంట్‌లో ఎంపిక చేసుకోవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. టేఫ్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ తమ సంస్థ ట్రాక్టర్స్, మెకానికల్ వ్యవసాయ పరికరాల తయారీలో అగ్రగామిగా ఉందన్నారు. ఎంతోమంది మెకానికల్, బీటెక్, డిప్లమా విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉన్నారన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కుమార్ బాబు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్‌లో ఎంపిక కావడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వై. దినకర్, కోఆర్డినేటర్ పి. అనిల్‌కుమార్, డిప్లమా ప్రిన్సిపాల్ మహేంద్రబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## జగన్ పెట్టేవన్నీ తప్పుడు కేసులే



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై జగన్ పేట్టే కేసులన్నీ తప్పుడు కేసులేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో నేడు తేటతెల్లం అయిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ వివరించాడు. మంగళవారం నగరంలోని 25వ డివిజను గాండ్ల వీధిలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో అబ్దుల్ పాల్గొని చంద్రబాబు చేసిన సంక్షేమ పథకాలు, అధికారంలోకి వచ్చిన తరువాత నూతనంగా ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోలను కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేశాడు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమకేసుల్లో ఒకటైన ఇన్నర్‌రింగురోడ్డు కేసులో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలిందన్నాడు. ఇది జగన్‌కి చెంపపెట్టన్నాడు. ఐఆర్‌ఆర్‌కేసులో సహనిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టంచేసిందని, గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుని సుప్రీంకోర్టు కూడా సమర్థించిందన్నాడు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నాడు. తప్పుడుకేసులు పెడుతూ ప్రజాధనాన్ని వైసీపీ దుర్వినియోగం చేస్తోందని వెల్లడించాడు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చేమో కాని ఖచ్చితంగా గెలిచి తీరుతుందనే విషయం ఇప్ప టికైనా జగన్ అర్థంచేసుకోవాలని సూచించాడు. చంద్రబాబుపై జగన్ ఎన్నికేసులు పెట్టినా ప్రజలు బాబు వెంటే ఉన్నారని అబ్దుల్ అన్నాడు. యశ్రబ్, ఇక్బాల్, పాషామొహిద్దీన్, సుధీర్, వెంకయ్య పాల్గొన్నారు.

## యువత విలువలతో కూడిన రాజకీయాలు నేర్చుకోవాలి



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** నేటియువత గాంధీ పాటించిన విలువలతో కూడిన రాజకీయాలను నేర్చుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నాడు. మంగళవారం మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా, . నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఉన్న గాంధీ బొమ్మ విగ్రహానికి అబ్దుల్‌అజీజ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా గాంధీ సామాన్య కుటుంబంలో పుట్టి, నిస్వార్థంగా సమాజంకోసం పనిచేసి మహాత్ముడిగా మారాడన్నాడు. అహింసతో ఏదైనా సాధించవచ్చని చాటిచెప్పిన గొప్పవ్యక్తి గాంధీ అన్నాడు. భూమి ఉన్నంతకాలం ఆయనను స్మరించుకుంటూనే ఉంటామని అజీజ్ చెప్పాడు. మహాత్మాగాంధీ విలువలతో కూడిన ప్రోత్సాహించారన్నాడు. ఆడబిడ్డ అర్ధరాత్రి రోడ్డుపై ఒంటరిగా వెళ్ళగలిగిన రోజు స్వాతంత్ర్యం వచ్చినట్లని, అయితే నేడు ఈ రాష్ట్రంలో పగలుకూడా మహిళలు రోడ్డుపైన తిరిగే పరిస్థితి లేదని ఆయన ఆరోపించాడు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగుప్త, దర్శి హరికృష్ణ, సుబ్రమణ్యం, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ కుష్ఠువ్యాధి పక్షోత్సవాలను ప్రారంభించిన డీఎంహెచ్ఓ



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** జి ల్లా కుష్ఠువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా స్పర్శ కుష్ఠువ్యాధి పక్షో త్సవాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య మంగ ళవారం ఎన్‌బిటీ కాల నీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించాడు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్‌బిటీ కాలనీతోపాటు చంద్రమౌళినగర్, జెవిఆర్ కాలనీ, ప్రగతినగర్‌లకు సంబంధించిన ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెంచలయ్య మాట్లాడుతూ కుష్ఠువ్యాధిని ప్రారంభదశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టిబి అధికారి డాక్టర్ ఖాదర్‌వలి మాట్లాడుతూ గాంధీ కుష్ఠువ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను గుర్తుచేశాడు.

## గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని జగనన్న తెచ్చారు



**కావలి, జనవరి 30 ప్రభాతవార్త** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని వైసిపి నేతలు తెలిపారు. కావలి వైసిపి కార్యాలయంలో మంగళవారం గాంధీజీ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, నల్లూరి వెంకట రమేష్, కనమర్లపూడి వెంకట నారాయణ, తిరివీధి ప్రసాద్, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, కలికి శ్రీహరిరెడ్డి, మండలి కృష్ణారావు, కనపర్తి రాజశేఖర్, నాగాచారి, మహిళలు తదితరులు పాల్గొని మాట్లాడారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా జగనన్న గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చి పెట్టారన్నారు. గాంధీజీ ఆశయాల బాటలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పయనిస్తుందన్నారు. వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైదాపురం ఎస్సైగా విజయ్‌కుమార్ బాధ్యతలు

**సైదాపురం, జనవరి 30, ప్రభాతవార్త** సైదాపురం మండలం నూతన ఎస్సైగా డీఎస్ విజయ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న చల్లా వాసు ఎన్నికల బదిలీలో భాగంగా గుంటూరు జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో డీఎస్ విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందరికి అందుబాటులో ఉంటూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తానని, ప్రజలు తనకు సహకరించాలని కోరారు.




## జగనన్న వెంట నడిచేందుకు మనమంతా సిద్ధం




**ఆత్మకూరు ,జనవరి30, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మంగళవారం జరిగిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆసరా సంబరాలకు హాజరైన ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, నాయకులు, మెప్మా స్బింది, పొదుపు మహిళలు కోలాట నృత్యాలతో పార్టీ పాటలతో ఘనస్వాగతం పలికారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోస ం నిత్యం శ్రమిస్తున్నారని , ప్రతిపక్ష పార్టీలు జగనన్న మీద యుద్ధం చేస్తుంటే జగనన్న పేదరికంపై యుద్ధం చేస్తూ ప్రతి ఇంటికి ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమంలో పాలుపంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, జగనన్న అందజేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్షపార్టీలు ఎన్నో ఆరోపణలు చేశారని, ముఖ్యమంత్రి సంక్షేమాన్ని చూసేందుకే చంద్రబాబు లోకేష్‌ను పాదయాత్రకు పంపించారన్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఏవిధంగా అమలు చేశారో ప్రజలందరూ చూశారని మళ్ళీ కాపీ మానిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తారని అలాంటి వారికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమాన్ని చేతల్లో చేసి చూపించి అవినీతికి తావులేకుండా పాలన అందించిన జగనన్న వెంటనే నడిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని , సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పొదుపు మహిళలు , అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన



**సైదాపురం, జనవరి 30, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన హామీలను సైతం నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా నాల్గో విడత సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలతో కలిసి వారు పాలాభిషేకం చేసి జ్యోతిప్రజ్వలన వెలిగించారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కును అందించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్‌రెడ్డి మాటాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని తెలిపారు. వైఎస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాల్గో విడతవిజయవంతంగా చేశారని తెలిపారు. సైదాపురం మండలంలో వైఎస్సార్ ఆసరా నాల్గో విడతకు గాను 746 సంఘాలకు గాను 7487 మంది సభ్యులకు రూ.5.23కోట్లను ప్రభుత్వం అందించడం జరిగిందని తెలిపారు. నాలుగు విడతలకు సంబంధించి రూ.20.91కోట్లను అక్కచెల్లెమ్మలకు అందించడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల కోసం వారిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించి ఎటువంటి అభివృద్ధి కావాలన్నా తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఏపీఎం రాధమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, మండల అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, నాయకులు రామ్ గోపాల్‌రెడ్డి, సింహ వివేక్ రెడ్డి, అభిరాజు, రాజశేఖర్‌నాయుడు, రాధాకృష్ణారెడ్డి, కమలపూడి సుబ్బారెడ్డి, పార్ధసారది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం - ఎమ్మెల్యే



**ఆత్మకూరు, జనవరి30, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగి కి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఇందుక ఓసం దశల వారీగా కా ర్యాచరణ రూపొందించుకొని ప్రణాళిక మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆత్మకూ రు నియోజకవర్గ శాసనసభ్యులు మేక పాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే తమ సొంత నిధులతో ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రూప్-2 ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు మంగళవారం ఆత్మకూరు మున్సిపల్‌కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో వారికి మెటీరియల్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ శాసనసభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన్పటి నుంచి నియోజకవర్గంలో త్రపి గ్రామంలోని నిరుద్యోగ యువత ఎంతమంది ఉన్నారో వాలంటీర్ల సహకారంతో వివరాలు సేకరించామన్నారు. వారికి ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా చేసుకొని ఇప్పటివరకు జాబ్‌మేళాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతకోసం గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేయడంతో వారిని ప్రోత్సహించే లక్ష్యంగా ఉచితంగా కోచింగ్ ప్రామాణిక మెటీరియల్ అందజేశారు. యువత రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారికి తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందనా న్నరు. గుంటూరు టార్గెట్ ఐఎస్ అకాడమి వారు అత్యుత్తమ శిక్షణ అందచేస్తున్నారని ఇక్కడ చదివిన వారిలో నూటికి 75శాతం మంది విజయలక్ష్యం సాధించారన్నారు. అలాంటి అకాడమి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో యువతకు ప్రనభుత్వ ఉద్యోగాలు పొందేలా కోచింగ్ అందజేసేందుకు సహకారం అందసిత్తామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో అధికారులు, నిరుద్యోగ యువత